## ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి : ఎఎస్‌పి

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

ఫిర్యాదుదారుల పట్ల గౌరవ మర్యాదలతో నడుచుకోవాలని, ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు ఎస్‌పి సూర్యచంద్రరావు సిబ్బందికి సూచించారు. నగరంలోని జిల్లా పోలీస్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల వద్ద నుంచి ఆయన ఫిర్యాదులు స్వీకరించారు. సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులను ఫోన్‌లో ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఫిర్యాదులు అందాయని ఆయన తెలిపారు. ఫిర్యాదుల పరిష్కారానికి పూర్తిస్థాయిలో కృషి చేస్తున్నామని చెప్పారు. స్టేషన్లలో ఫిర్యాదుదారుల పట్ల గౌరవ మర్యాదలతో మెలగాలని సూచించారు. అభయ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు పూర్తి స్థాయిలో సిబ్బంది కృషి చేయాలన్నారు. మహిళల భద్రతే లక్ష్యంగా తాము పని చేస్తున్నామన్నారు.

# మాటలు బారెడు.. నిధులు బెత్తెడు..!

**చింతలపూడి ఎత్తిపోతలకు రూ.150 కోట్లు**
**పశ్చిమ డెల్టా ఆధునికీకరణకు రూ.25 కోట్లు**
**పోలవరానికి రూ4,873 కోట్లు**
**నిర్వాసితులకు కేటాయింపుపై స్పష్టత కరువు**
**అన్నదాత సుఖీభవ జమపై రాని స్పష్టత**
**ప్రతిపాదిత బడ్జెట్‌పై అంతా అయోమయమే**

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

కూటమి ప్రభుత్వం సోమవారం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కేటాయింపులు మాటలు బారెడు, నిధులు బెత్తెడు అన్నట్లుగా ఉన్నాయి. బడ్జెట్‌లో అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుల్లో స్పష్టత లేకుండాపోయింది. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల్లో పోలవరానికి కొంత మెరుగ్గా నిధులు కేటాయించినప్పటికీ, చింతలపూడి, డెల్టా ఆధునికీకరణ పనులకు సంబంధించిన నిధులు అరకొరగా ఉన్నాయి. రైతులు ఎంతగానో ఎదురుచూస్తున్న అన్నదాత సుఖీభవ పథకానికి రూ.4,500 కోట్లు కేటాయిస్తున్నట్లు బడ్జెట్‌లో పేర్కొన్నా రైతుల ఖాతాల్లో ఎప్పటికి జమ చేస్తారో స్పష్టత ఇవ్వని పరిస్థితి. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ సోమవారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్‌పై జిల్లా రైతాంగం, ప్రజలు పెదవి విరుస్తున్నారు. ఆర్థిక మంత్రి తన ప్రసంగంలో చింతలపూడి ఎత్తిపోతల ప్రాజెక్టును పూర్తిచేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, తొలి ప్రాధాన్యత ప్రాజెక్టులుగా గుర్తించినట్లు తెలిపారు. సాగునీటి ప్రాజెక్టులకు మొత్తం రూ.16 వేల కోట్లు వరకూ కేటాయించగా, చింతలపూడి ఎత్తిపోతలకు కేటాయించిన నిధులు మాత్రం కేవలం రూ.150 కోట్లు మాత్రమే. ఈ నిధులతో చింతలపూడి పనులు ఏవిధంగా ముందుకు సాగుతాయో తెలియని పరిస్థితి. చింతలపూడి తొలిదశ పనులు పూర్తికావడానికి రూ.3,782 కోట్లు అవసరమని అధికారులు అంచనా వేశారు. 2026కు ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రభుత్వం చెబుతోంది. అలాంటప్పుడు రూ.150 కోట్లు కేటాయిస్తే ఏవిధంగా వేగంగా పనులు ముందుకు సాగుతాయో ప్రభుత్వమే చెప్పాలి. తూర్పు, పశ్చిమగోదావరి డెల్టా ఆధునికీకరణకు బడ్జెట్‌లో రూ.50.62 కోట్లు కేటాయించారు. దీనిలో పశ్చిమగోదావరిలో డెల్టా ఆధునికీకరణకు రూ.25 కోట్లు కేటాయించనున్నారు. జిల్లాలో డెల్టా ఆధునికీకరణ పూర్తికావాలంటే దాదాపు రూ.వెయ్యి కోట్లు వరకూ అవసరం. ఏడాదికి కనీసంగా రూ.300 కోట్లు పనులైనా చేస్తే తప్ప పూర్తికావు. అరకొర నిధులతో డెల్టా ఆధునికీకరణ పనులు ఏవిధంగా ముందుకు తీసుకెళ్తారో ప్రభుత్వమే చెప్పాలి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలవరం ప్రాజెక్టుకు బడ్జెట్‌లో రూ.4,873 కోట్లు కేటాయించారు. పోలవరం ప్రాజెక్టులో అత్యంత కీలకం నిర్వాసితులకు పరిహారం అందించడం. కేటాయించిన నిధుల్లో నిర్వాసితులకు ఎంతమేర కేటాయించారో స్పష్టత లేదు. తమకు నిధుల కేటాయింపుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని నిర్వాసితులు కోరుతున్నారు.

**అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపుపై కొరవడిన స్పష్టత**

జిల్లాలో అభివృద్ధి పనులకు సంబంధించిన బడ్జెట్ కేటాయింపులపైనా స్పష్టత లేకుండాపోయింది. కొల్లేరులో రెగ్యులేటర్ల నిర్మాణం, నరసాపురం ఫిషింగ్ హార్బర్, పాలకొల్లు సమీపంలోని దగ్గులూరు మెడికల్ కాలేజీ నిర్మాణానికి నిధుల కేటాయింపులు కనిపించని పరిస్థితి. వ్యవసాయ బడ్జెట్‌లోనైనా వరికి బోనస్ ఇస్తారని రైతులు ఆశించారు. అటువంటి ప్రకటన లేకుండాపోయింది. ఆక్వా, పామాయిల్ రైతులకు ప్రోత్సాహకాలపైనా పెద్దగా ప్రస్తావన లేదు. జిల్లాకు నిధుల కేటాయింపు అరకొరగా ఉండటంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

**అన్నదాత సుఖీభవ జమ ఎప్పుడు..?**

గత ప్రభుత్వం రైతుభరోసా కింద కేంద్రం ఇచ్చే పిఎం కిసాన్ పథకంతో కలుపుకుని రైతులకు ఏడాదికి రూ.13,500 ఇచ్చేది. తాము అధికారంలోకి వస్తే రూ.20 వేలు ఇస్తామని కూటమి ప్రకటించింది. కేంద్రం ఇచ్చే రూ.ఆరువేలు కాకుండా, రాష్ట్ర ప్రభుత్వం రూ.14 వేలు ఇవ్వనున్నట్లు చెబుతున్నారు. రైతుభరోసా పేరును అన్నదాత సుఖీభవ కింద మార్చారు. ఖరీఫ్ పూర్తవుతున్నా ఇప్పటికీ రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ సొమ్ము జమ కాలేదు. దీంతో రైతుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. బడ్జెట్‌లో అన్నదాత సుఖీభవకు రూ,4,500 కోట్లు కేటాయిస్తున్నట్లు చూపించారు. ఈ సొమ్ము రైతుల ఖాతాల్లో ఎప్పుడు జమ చేస్తారో మాత్రం స్పష్టత ఇవ్వలేదు. దీనిపై స్పష్టత ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

### గిరిజనులు, దళితులకు తీవ్ర అన్యాయం

**సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి**

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో దళితులకు, గిరిజనులకు అన్యాయం జరిగిందని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి విమర్శించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పోలవరం ప్రాజెక్టుకు తమ భూములు ఇచ్చి సర్వం కోల్పోయిన గిరిజనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీరని అన్యాయం చేశాయని పేర్కొన్నారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్ట పరిహారాన్ని పూర్తిస్థాయిలో చెల్లించలేదని, పునరావాస కాలనీలను పట్టించుకోవడం లేదని తెలిపారు. కూటమి ప్రభుత్వం పునరావాసానికి నిధుల కేటాయిస్తుందని ఎదురుచూసిన పోలవరం నిర్వాసితులకు నిరాశే మిగిలిందని పేర్కొన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్‌కు నిధుల కేటాయింపు చాలా తక్కువగా ఉందని తెలిపారు. మొత్తంగా బడ్జెట్ దళితులు, గిరిజనులు, సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని తెలిపారు.

## 236 అర్జీలు స్వీకరణ

**కలెక్టర్ కె.వెట్రిసెల్వి**

ప్రజాశక్తి - ఏలూరు

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అందిన ఫిర్యాదుల పరిష్కారాన్ని నిర్ణీత కాలవ్యవధిలో నాణ్యతతో పరిష్కరించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అర్జీదారుల నుంచి 236 దరఖాస్తులు స్వీకరించినట్లు ఆమె తెలిపారు. వివిధ సమస్యలపై వేదిక నుంచే జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా ఆమె డివిజన్, మండల అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి ఆదేశించారు. ఆయా సమస్యలపై వేగంగా స్పందించి పరిష్కారం చూపాలన్నారు. అందిన ఫిర్యాదులను తక్షణమే నిష్పక్షపాతంగా, సమర్థవంతంగా పరిష్కరించాలన్నారు. ఫిర్యాదులను అధికారులు క్షుణంగా పరిశీలించి రీఓపెనింగ్ లేకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఒ వి.విశ్వేశ్వరరావు, ఆర్‌డిఒ అచ్యుత అంబరీష్, డిఆర్‌డిఎ పీడీ ఆర్.విజయరాజు, డిప్యూటీ కలెక్టర్ భాస్కరరావు, మున్సిపల్ కమిషనర్ ఎ.భానుప్రతాప్ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్

**అందిన అర్జీల్లో కొన్ని**

నిడమర్రు మండలం పెదనిండ్రకొలనుకు చెందిన పెద్దిరాజు తమ గ్రామంలో కూలరాజు చెరువును ప్రభుత్వ అనుమతి లేకుండా చేపలు, రొయ్యల చెరువుగా మార్చారని, దీనిపై చర్యలు తీసుకోవాలని అర్జీ అందజేశారు. కలిదిండికి చెందిన వెంకటశివరామ్ తమ గ్రామంలో వంద మంది రైతులకు సంబంధించిన భూమిని 22ఎ రికార్డుల నుండి తొలగించాలని అర్జీ అందజేశారు.

## జనవరి 22, 23 తేదీల్లో హేలాపురి బాలోత్సవం

**నూతన లోగో, బ్యానర్ ఆవిష్కరణ**

ప్రజాశక్తి - ఏలూరు

హేలాపురి బాలోత్సవం ఐదో పిల్లల సంబరాలు వచ్చే జనవరి 22, 23 తేదీల్లో నిర్వహించాలని ఆహ్వాన సంఘం నిర్ణయించింది. బాలోత్సవ సన్నాహక సమావేశం ఆలపాటి నాగేశ్వరరావు అధ్యక్షతన స్థానిక బాలోత్సవ భవనంలో సోమవారం జరిగింది. ఆలపాటి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఐదో పిల్లల సంబరాలు ఏలూరు నగరం, ఎనిమిది మండలాల్లోని పాఠశాలల నుంచి విద్యార్థులను ఆహ్వానించనున్నట్లు, 60కుపైగా అంశాల్లో తమ ప్రతిభపాటవాలు ప్రదర్శించే అవకాశం కల్పించనున్నట్లు వివరించారు. డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ కళ, నైపుణ్యాభివృద్ధి, సామాజిక స్పృహ పెరగడానికి బాలోత్సవాలు దోహదపడతాయన్నారు. అడుసుమిల్లి నిర్మల, ఎంఎస్.కుమార్ మాట్లాడగా హేలాపురి బాలోత్సవం నూతన లోగోను డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య ఆవిష్కరించారు. బ్యానర్‌ను అడుసుమిల్లి నిర్మల, ఎంఎస్ఎంఎస్.కుమార్ ఆవిష్కరించారు. ఆహ్వాన సంఘం గౌరవాధ్యక్షులుగా ఎంఎల్‌సి ఐ.వెంకటేశ్వరరావు, ఛైర్మన్‌గా అడుసుమిల్లి నిర్మల, అధ్యక్షులుగా ఆలపాటి నాగేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులుగా విజిఎంఆర్.కృష్ణారావు, ఎంఎస్ఎంఎస్.కుమార్, గుబ్బల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ దేవరకొండ వెంకటేశ్వర్లు, గౌరవ సలహాదారులుగా డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య, డాక్టర్ ఎంబిఎస్‌వి.ప్రసాద్, ఎల్‌వి.సాగర్, ఎమ్‌డి.మెహరాజా, యు.చక్రపాణి, మునగాల మురళీకృష్ణ, గౌరవ కార్యదర్శులుగా జె.సత్యనారాయణరాజు, కెఎస్‌కె.సత్యనారాయణ, పిఎస్.లక్ష్మి, సాంకేతిక అంశాల సమన్వయకర్తలుగా పి.మంగరాజు, డి.హేమసుందర్, వై.అర్జున్‌రావుతోపాటు పది మంది, విద్యా సంబంధ అంశాల సమన్వయకర్తలుగా షేక్ ముస్తఫాఅలీ, ఎస్.కస్తూరిరావ్, పి.కస్తూరిబాయితోపాటు పది మంది వ్యవహరిస్తారని సమన్వయకర్త గుడిపాటి నరసింహారావు ప్రకటించారు



లోగో ఆవిష్కరిస్తున్న డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య

# జెడ్‌పి రాజ'కీ'యం..!

**వైసిపి జెడ్‌పిటిసిలకు అధికార పార్టీ ఝలక్**
**ఎన్నికల కోడ్ పేరుతో జెడ్‌పి అత్యవసర సమావేశం వాయిదా**
**ఇదేం తీరంటూ వైసిపి జెడ్‌పిటిసిల ఆందోళన**
**కోడ్ ముగిసిన తర్వాత సమావేశానికి అధికారులు ఓకే**

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

ఉమ్మడి జిల్లా పరిషత్ రాజకీయం రోజురోజుకీ మలుపులు తిరుగుతోంది. జెడ్‌పి ఛైర్‌పర్సన్‌పై తిరుగుబాటు చేసిన వైసిపి జెడ్‌పిటిసిలకు అధికార పార్టీ తమ రాజకీయ వ్యూహంతో ఝలక్ ఇచ్చింది. సోమవారం జరగాల్సిన అత్యవసర జెడ్‌పి సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసి వైసిపి సభ్యులకు ఊహించని షాక్ ఇచ్చింది. దీంతో వైసిపి జెడ్‌పిటిసి సభ్యులంతా ఆందోళనకు దిగడం, కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం ఇవ్వడం హాట్‌టాపిక్‌గా మారింది. వైసిపి నుంచి టిడిపిలో చేరిన జెడ్‌పి ఛైర్‌పర్సన్ గంటా పద్మశ్రీపై అనర్హత వేటు వేయాలని గడిచిన రెండు నెలలుగా వైసిపి జెడ్‌పిటిసిలు పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ప్రత్యేక సమావేశం నిర్వహించాలని అధికారులను కోరినా పట్టించుకోకపోవడంతో స్టాండింగ్ కమిటీ సమావేశాలను వైసిపి జెడ్‌పిటిసిలు బహిష్కరించారు. దీంతో ఈ నెల 11న జెడ్‌పి అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు జెడ్‌పి సిఇఒ ప్రకటించారు.

**అత్యవసర సమావేశం వాయిదాతో షాక్**

జెడ్‌పి అత్యవసర సమావేశంలో ఏం మాట్లాడాలి. అవిశ్వాస తీర్మానం ఏవిధంగా పెట్టాలనే వ్యూహాలకు వైసిపి జెడ్‌పిటిసిలు గట్టి కసరత్తే చేశారు. సోమవారం ఉదయం పది గంటలకు సమావేశం జరగాల్సి ఉండగా ఆదివారం రాత్రి అనూహ్యంగా ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమావేశం వాయిదా వేస్తున్నట్లు జెడ్‌పి అధికారులు ప్రకటించారు. రాత్రికి రాత్రి జెడ్‌పిటిసిలకు ఫోన్ చేసి సమాచారం తెలిపారు. అధికార పార్టీ వ్యూహంతో ఒక్కసారిగా జెడ్‌పిటిసి సభ్యులు షాక్‌కు గురయ్యారు. సమావేశం వాయిదా వేస్తున్నట్లు సమాచారం ఇచ్చినప్పటికీ సోమవారం ఉదయమే దాదాపు 35 మంది జెడ్‌పిటిసిలు జెడ్‌పి సమావేశ మందిరానికి చేరుకున్నారు. అధికారికంగా సమావేశం వాయిదా వేస్తున్నట్లు అధికారులు వారికి నోట్ రూపంలో అందించారు. దీంతో జెడ్‌పి ఛైర్‌పర్సన్ డౌన్‌డౌన్, సిఇఒ డౌన్‌డౌన్ అంటూ సభ్యులు ఆందోళనకు దిగారు. ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల షెడ్యూల్ ఈ నెల నాలుగో తేదీన వచ్చింది. అత్యవసర సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఎనిమిదో తేదీన ప్రకటించారు. అప్పటికే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. అటువంటప్పుడు సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రకటించి ఎందుకు వాయిదా వేశారనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. 11న అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కావడంతో ఎంఎల్ఎలు ఎవరూ సమావేశానికి హాజరయ్యే పరిస్థితి లేదు. ఎంఎల్ఎలు లేకపోతే జెడ్‌పిటిసి సభ్యులు మరింత గట్టిగా ఛైర్‌పర్సన్‌ను నిలదీసే పరిస్థితి ఉంటుందనే కారణంతోనే సమావేశాన్ని వాయిదా వేసినట్లు తెలుస్తోంది. సమావేశం ఎప్పుడు నిర్వహిస్తారో రాతపూర్వకంగా ఇవ్వాలని జెడ్‌పిటిసి సభ్యులంతా సిఇఒను పట్టుబట్టారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వేస్తామని చెప్పినా తేదీ ప్రకటించాలని పట్టుబట్టారు. ఆయన అందుకు నిరాకరించడంతో అంతా ర్యాలీగా బయల్దేరి కలెక్టరేట్‌కు చేరుకుని 'మీకోసం' కార్యక్రమంలో ఉన్న కలెక్టర్ వెట్రిసెల్విని కలిశారు. కోడ్‌లో సమావేశం కుదరదని ఆమె చెప్పగా, కోడ్ ముగిశాక 15 రోజుల్లో సమావేశం జరపాలని సభ్యులు కోరారు. పరిశీలిద్దామని కలెక్టర్ చెప్పడంతో సభ్యులంతా వెనుదిరిగారు. సమావేశం వాయిదాపై ఎంఎల్‌సి కవురు శ్రీనివాస్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి విధానాలు ఏమాత్రం ఆమోదయోగ్యంకాదని అన్నారు.

కలెక్టర్‌తో మాట్లాడుతున్న జెడ్‌పిటిసిలు

### ఎవరో వెనకుండి అల్లరి చేయిస్తున్నారు

**గంటా పద్మశ్రీ, జెడ్‌పి ఛైర్‌పర్సన్**

ఎంఎల్‌సి ఎన్నికల కోడ్ నేపథ్యంలో సమావేశం నిర్వహించకూడదని కలెక్టర్ తెలిపారు. దీంతో వాయిదా వేశాం. వెంటనే సభ్యుల గ్రూపులో పెట్టడం, సమాచారం ఇవ్వడం సైతం జరిగింది. ఎవరో వెనకుండి అల్లరి చేయిస్తున్నారు. జెడ్‌పి ఛైర్‌పర్సన్‌గా బిసి మహిళ ఉండటం వారికి ఇష్టం లేదు. నా ఎన్నిక సమయంలోనూ కుట్రలు చేశారు. గత ప్రభుత్వంలో జెడ్‌పిటిసిలకు విలువ ఇవ్వడం లేదని అంతా అనుకున్న సంగతి మరిచిపోకూడదు. ఇంకా రెండేళ్లు పదవి ఉంది. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు అంతా కృషి చేద్దాం. కొంతమంది వ్యక్తులు సభ్యులను పావుల్లా వాడుకుంటున్నారు. ఆ మాటలు వినొద్దు. నాతో కలిసి ప్రయాణం చేయమని అందరినీ కోరుతున్నాను.

## జమిలి ఎన్నికల ఆలోచన విరమించుకోవాలి

ప్రజాశక్తి - కలిదిండి

రాజ్యాంగ విరుద్ధమైన జమిలి ఎన్నికల ఆలోచన విరమించుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డిఎన్‌విడి.ప్రసాద్ డిమాండ్ చేశారు. సిపిఎం ప్రజాపోరు యాత్రలో భాగంగా ఆయన సోమవారం కలిదిండిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాలు మోపడం ఆపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. నిత్యావసరాల ధరలు తగ్గించాలని, విద్యుత్ ట్రూఅప్ ఛార్జీలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉచిత ఇసుక అందుబాటులోకి తేవాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని ప్రసాద్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి శేషపు మహంకాళిరావు, నేతలు జక్కుల మహేష్, కె.శ్రీనివాస్, డివి.సత్యనారాయణ, చిన్నం శ్రీకాంత్, పి.సత్యనారాయణ, పి.రాజేష్, పి.గోపీ, బి.రఘు, జి.వినోద్ పాల్గొన్నారు.

**ఏలూరు అర్బన్:** ప్రజాపోరు యాత్ర సోమవారం ఏలూరు వన్‌టౌన్‌లోని పడమర వీధి, వంగాయగూడెం, ఆముదాల అప్పలస్వామి కాలనీ, అరుంధతీపేట, దక్షిణపు వీధి తదితర ప్రాంతాల్లో జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం నేత ఎ.శ్యామలారాణి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన మద్యం పాలసీ వల్ల మహిళలు, చిన్నారులపై అత్యాచారాలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏలూరులోనే సామూహిక అత్యాచార ఘటనలు జరిగాయన్నారు. మద్యం బాటిల్ రూ.99కే ఇస్తున్నామని చెబుతున్న ప్రభుత్వం వంట నూనెను రూ.99కే ఇవ్వలేకపోతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం నిత్యావసరాల ధరలను అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నేతలు వైఎస్.కనకారావు, పి.ఆదిశేషు, జి.శారద, వివిఎన్.ప్రసాద్, జె.గోపి, మీసాల సత్యం పాల్గొన్నారు.

**టి.నరసాపురం:** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మోసపూరిత విధానాలను వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి.రామకృష్ణ పిలుపునిచ్చారు. ప్రజాపోరు కార్యక్రమాన్ని సోమవారం టి.నర్సాపురంలో నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ మత రాజకీయాలు చేస్తూ ప్రజలను వేధిస్తున్నారన్నారు. సూపర్‌సిక్స్ అమలు చేయాలని కోరారు. వ్యవసాయ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, అసైన్డ్, సీలింగ్ భూములను పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం మండల కన్వీనర్ అనుమోలు మురళి, నేతలు మడకం కుమారి, భరగడ కుమారి, పి.మంగ, ముత్తమ్మ, శిరీష పాల్గొన్నారు.

కలిదిండిలో..

భీమడోలులో..

టి.నర్సాపురంలో..

**భీమడోలు:** భీమడోలులో సోమవారం సిపిఎం ఆధ్వర్యాన ప్రజాపోరు నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్.లింగరాజు ఆధ్వర్యంలో అర్జావారిగూడెంలో ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లింగరాజు మాట్లాడగా నాయకులు కట్టా భాస్కరరావు, కల్లేపల్లి వెంకటేశ్వరరావు, ముప్పిరిశెట్టి పానకాలు, బిబి.లక్ష్మి, కేతా నాగమణి పాల్గొన్నారు.

**ఆగిరిపల్లి:** 14న తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రాజు కోరారు. ప్రజాపోరు యాత్రలో భాగంగా సోమవారం ఆగిరిపల్లిలో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ధర్నా పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి సిహెచ్.శివనాగరాజు, నేతలు జె.గోపాలరావు, ఎం.నరేష్, ఎస్.కోటేశ్వరరావు, ఎన్.ఊళక్కయ్య, పి.సుభాకరరావు, స్టాలిన్ పాల్గొన్నారు.

**నిడమర్రు:** భువనపల్లిలోని పాత కాలనీ, వైఎస్ఆర్ కాలనీల్లో సిపిఎం ప్రజాపోరు కార్యక్రమం నిర్వహించారు. నాణ్యమైన కరెంటు అందడం లేదని, లోఓల్టేజీతో ఇంట్లో విద్యుత్ ఉపకరణాలు కాలిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం నేతలు గవర సత్యనారాయణ, వెలగలేటి మోహన్ మాట్లాడుతూ 14న తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో కోన శ్రీనివాసరావు, కానూరు రాజు, అనిత, లక్ష్మి, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# నేడు ఉపాధ్యాయ ఎంఎల్‌సి అభ్యర్థి గోపీమూర్తి నామినేషన్

**సిద్ధాంతం నుంచి కాకినాడ వరకూ కార్లతో ర్యాలీ**
**కాకినాడ కలెక్టరేట్ కోర్టు హాల్లో నామినేషన్ సమర్పణ**
**విద్యార్థి దశ నుంచే విద్యారంగ సమస్యలపై గోపీమూర్తి పోరాటం**

ప్రజాశక్తి - భీమవరం

ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి పిడిఎఫ్ అభ్యర్థి బొర్రా గోపీమూర్తి ఈ నెల 12న నామినేషన్ దాఖలు చేయనున్నారు. కాకినాడ కలెక్టరేట్‌లో గోపీమూర్తి నామినేషన్ పత్రాలు సమర్పించనున్నారు. సిద్ధాంతం నుంచి కాకినాడ వరకూ ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ప్రజాసంఘాల నేతలు, అధ్యాపకులు, అభిమానులు భారీ సంఖ్యలో కార్లలో ర్యాలీగా వెళ్లి నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఎంఎల్‌సి ఉప ఎన్నికల షెడ్యూల్ ఇప్పటికే విడుదల చేశారు. ఎన్నికల నోటిఫికేషన్ సోమవారం విడుదలైంది. దీంతో ప్రారంభమైన నామినేషన్ల ప్రక్రియ 18 సాగనుంది. 19న పరిశీలన, 21 వరకూ నామినేషన్ల ఉపసంహరణ కొనసాగనుంది. డిసెంబర్ 5న పోలింగ్, 9న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నిక 2021 మార్చిలో జరిగింది. ఆ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా బరిలోకి దిగిన షేక్ సాబ్జీ అఖండ విజయం సాధించారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా మొదటి ప్రాధాన్యతా ఓట్ల లెక్కింపులోనే విజయకేతనం ఎగురవేశారు. 2023 డిసెంబర్ 15న జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ సాబ్జీ మృతి చెందారు. సాబ్జీ దాదాపు రెండున్నరేళ్లు మాత్రమే పదవిలో ఉన్నారు. ఇంకా మూడున్నరేళ్లు పదవీకాలం ఉండడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఉభయగోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఉపఎన్నికకు సంబంధించి ఓటర్ల నమోదు, ముసాయిదా జాబితా వంటివి పూర్తి చేసి ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసింది.



**ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్‌దే పైచేయి**

ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో దాదాపు 16,318 మందికిపైగా ఉపాధ్యాయ ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకోను న్నారు. 2021లో జరిగిన ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా షేక్ సాబ్జీ గెలుపొందారు. అంతకుముందు రాము సూర్యారావు పిడిఎఫ్ నుంచి గెలుపొందారు. ఈసారి జరగనున్న ఉప ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి గోపీమూర్తి బరిలోకి దిగుతున్నారు. ఇప్పటికే ఆయన ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ఉపాధ్యాయులను, సంఘాల నాయకులను కలిసి మద్దతు కోరారు. గెలిచిన అభ్యర్థి పదవీ కాలం 2027 మార్చి వరకూ ఉండనుంది.

**విద్యార్థి దశ నుంచే సమరశీల భావాలు**

యలమంచిలి మండలం నార్నిమెరక గ్రామంలోని గమళ్లపేటలో గోపీమూర్తి జన్మించారు. గోపీమూర్తి ప్రాథమిక విద్య ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో, హైస్కూల్ విద్య మట్లపాలెం జెడ్‌పి హైస్కూల్లో సాగింది. భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో ఇంటర్, బిఎస్‌సి చదివారు. ఏలూరు సిఆర్‌రెడ్డి కళాశాలలో బిఇడి పూర్తిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సి మ్యాథ్స్ పట్టా, నాగార్జున యూనివర్సిటీ నుంచి ఎంఎస్‌సి కెమిస్ట్రీ పట్టా, ఆంధ్రా యూనివర్సిటీ విశాఖపట్నం నుంచి ఎంఇడి పట్టా పొందారు. 1998లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. తర్వాత స్కూల్ అసిస్టెంట్‌గా పని చేశారు. అత్తిలి మండలం కొమ్మర జెడ్‌పి హైస్కూల్లో పని చేస్తూ 12 ఏళ్ల సర్వీస్ ఉన్నప్పటికీ స్వచ్ఛందంగా ఉద్యోగ విరమణ చేశారు. ప్రజా ఉద్యమ సారధిగా, విద్యావేత్తగా గోపీమూర్తి మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. విద్యార్థి దశలోనే గోపీమూర్తి విద్యార్థి సంఘంలో పనిచేసి సమస్యల పరిష్కారం కోసం పాటుపడ్డారు. నేదురుమిల్లి జనార్దనరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రయివేటు ఇంజినీరింగ్ కళాశాలల్లో క్యాపిటేషన్ ఫీజు వ్యతిరేక ఉద్యమంలో పాల్గొన్నారు. 1991లో ఆనాటి కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన అనేక ఉద్యమాల్లో ఉన్నారు.

**ఉద్యమాల్లో గోపీమూర్తి ముద్ర**

యుటిఎఫ్‌లో గోపీమూర్తి మండల స్థాయి నుంచి పైస్థాయి వరకూ కీలక భూమిక పోషించారు. 2023లో మండల ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టగా, 2015లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శిగా పగ్గాలు చేపట్టారు. 2021లో రాష్ట్ర కోశాధికారిగా ఎన్నికయ్యారు. గతంలో పశ్చిమగోదావరి జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్‌గా, 2017లో జెఎసి జిల్లా కోఛైర్మన్‌గా, 2022లో ఎస్‌టిఎఫ్ఐ జాతీయ కౌన్సిలర్‌గా ఎన్నికయ్యారు. 2007లో పదో తరగతి మూల్యాంకనం సందర్భంగా ఉపాధ్యాయ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడటంతో అక్రమ కేసులు బనాయించారు. రెండున్నరేళ్లపాటు కోర్టుల చుట్టూ తిరగాల్సి వచ్చింది. అప్రంటీస్ విధానాలకు వ్యతిరేకంగా సాగించిన పోరు, 2008లో జరిగిన సమ్మెలో గోపీమూర్తి ప్రముఖ పాత్ర పోషించారు. ఎట్టకేలకు 2012లో ప్రభుత్వం అప్రంటీస్ వ్యవస్థను రద్దు చేసింది. సిపిఎస్‌ను వ్యతిరేకిస్తూ శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు వరకూ 1700 కిలోమీటర్లు సాగిన మోటార్ సైకిల్ ర్యాలీలో గోపీమూర్తి పాల్గొన్నారు. 2022లో సిపిఎస్‌కు వ్యతిరేకంగా జరిగిన పోరులో క్రియాశీల పాత్ర పోషించారు.

**సామాజిక సేవల్లోను ముందడుగు**

కరోనాకాలంలో యుటిఎఫ్ అందించిన సేవల్లో గోపీమూర్తి తనవంతు పాత్ర పోషించారు. యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో కరోనా ఐసోలేషన్ సెంటర్ నిర్వహణలో ఇతర నేతలతో కలిసి గోపీమూర్తి తన వంతు కృషి చేశారు. ఆటో డ్రైవర్లు, కార్మికులు, జర్నలిస్టులు వంటి వారికి బియ్యం, కిరాణా సరుకులు, కూరగాయలు వంటివి అందించారు. ఇళ్లల్లో ఉన్న ప్రజలకు ఆహారం అందించే కార్యక్రమాలు కూడా చేపట్టారు.

## 'బడ్జెట్‌లో అన్నదాతలకు ఒరిగేదేమీ లేదు'

**ఏలూరు అర్బన్ :** రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌లో నామమాత్రపు కేటాయింపులతో అన్నదాతలకు ఒరిగేదేమీ లేదని, పైగా వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపునకు నిధులు కేటాయించి రైతు మెడకు ఉరితాడు బిగించడం అన్యాయమని రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ విమర్శించారు. స్థానిక అన్నే భవనంలో రాష్ట్ర వ్యవసాయ బడ్జెట్‌పై ఆయన మీడియాతో మాట్లాడారు. మోటార్లకు మీటర్ల బిగింపునకు నిధులు కేటాయిం చడం అంటే ఇదేనా రైతులకు ఇచ్చిన వాగ్దానమని ప్రశ్నించారు.వెంటనే రైతులకు, కౌలు రైతులకు పెట్టుబడి సాయం అందించాలని కోరారు.కౌలు రైతుల సంక్షేమానికి నిధులు కేటాయింపులు ఏవని ప్రశ్నించారు.

## బకాయి వేతనాలు చెల్లించాలని ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ధర్నా చేస్తున్న ఆయాలు

నాలుగు నెలల వేతన బకాయిలు వెంటనే చెల్లిం చాలని కోరుతూ ఏలూరు నగరం, మండలంలోని ప్రభుత్వ పాఠశాలల స్కూల్ శానిటేషన్ వర్కర్లు (ఆయాలు) 200 మంది స్థానిక డిఇఒ కార్యాలయం, కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నాలు నిర్వహించారు. తొలుత డిఇఒ కార్యాల యం వద్ద ధర్నా చేపట్టి బకాయి జీతాలు చెల్లించాలని, పస్తు లతో పనులు చేయించడం సిగ్గుచేటని, స్కూల్ శానిటేషన్ వర్కర్లకు జిఒ నెం.7 ప్రకారం రూ.15 వేలు కనీస వేతనం ఇవ్వాలని నినదించారు. అనంతరం అక్కడి నుంచి కలెక్టరేట్ వరకు ప్రదర్శన చేపట్టి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నుద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, యూనియన్ నగర గౌరవాధ్యక్షులు బి.సోమయ్య మాట్లాడుతూ స్కూల్ శానిటేషన్ వర్కర్లు నాలుగు నెలలుగా జీతాల్లేక అనేక అవస్థలు పడుతున్నారన్నారు. బకాయి జీతాలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృ తం చేస్తామని హెచ్చరిం చారు. సిఐటియు నగర నేతలు జె.గోపి, ఎ.జాన్‌బాబు ఆందోళనకు సంఘీభావం తెలి పారు. ఈ కార్యక్రమానికి కృష్ణవేణి, దుర్గ, ఝాన్సీరాణి, ఉషారాణి, భవాని, సరస్వతి, లక్ష్మీ బాలాజీ, కె.లక్ష్మి తదితరులు నాయకత్వం వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జాయింట్ కలెక్టర్‌కు, డిఇఒకు అందజేశారు.

## 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలి : రైతు సంఘం

**దెందులూరు :** రైతులకు, కౌలురైతులకు 50 శాతం సబ్సిడీపై టార్పాలిన్లు అందించాలని, తేమశాతం నిబంధన సడలించి వాయుగుండం నేపథ్యంలో ధాన్యం యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని, వరికోత యంత్రం కిరాయిలు నియంత్రించాలని ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సోమవారం ఎపి రైతుసంఘం నాయకులు మండలంలోని సత్యనారాయణపురం, ఉండ్రాజవరం గ్రామాల్లో పర్యటించి కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని పరిశీలించారు. రైతులను, కౌలురైతులను అడిగి ధాన్యం కొనుగోలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ కోత కిరాయిలు పెంచి వేయడంతో నినాదాలు చేస్తూ ధాన్యం కల్లాల వద్ద కౌలురైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ఆలస్యం చేస్తే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సంఘం జిల్లా కమిటీ సభ్యులు సున్నా వెంకట్రావు మాట్లాడుతూ వాతావరణం మారడంతో అన్నదాతలు ఇబ్బందులు పడుతున్నారన్నారు.

## నూజివీడును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : మంత్రి

**నూజివీడు టౌన్ :**నూజివీడు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నిలిపేందుకు కృషి చేస్తానని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. మండలంలోని కొత్త రావిచర్లలో రూ.20 లక్షలు, పాత రావిచర్లలో రూ.15 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో రూ.20 కోట్లతో రోడ్లు, డ్రెయినేజీ, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించే పనులను చేపడుతున్నామ న్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## 3,540 క్యూసెక్కుల నీరు విడుదల

**పోలవరం :**పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి అధికారులు సోమవారం 3,540 క్యూసెక్కుల గోదావరి జలాలను పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు విడుదల చేశారు. పట్టిసీమ ఎత్తిపోతల పథకం 2015 ఆరంభం నుంచి ఈ ఏడాది జులై మూడో తేదీ వరకూ 418.3505 క్యూసెక్కుల నీటిని కృష్ణా, రాయలసీమ, ఉమ్మడి పశ్చిమ డెల్టాలకు అధికారులు విడుదల చేశారు.

## ధాన్యం కొనుగోళ్లు పారదర్శకంగా ఉండాలి : జెసి

ప్రజాశక్తి - భీమడోలు

మిల్లు పని తీరును పరిశీలిస్తున్న జెసి

ధాన్యం కొనుగోలు పారదర్శకంగా, వేగవంతంగా ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని భీమడోలు తహాశీల్దార్ రమాదేవికి జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి సూచించారు. ఆమె సోమవారం భీమడోలు మండలంలో పర్యటించారు. పూళ్లలో ఒక రైస్ మిల్లు ద్వారా జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు. ధాన్యాన్ని భద్రపరుస్తున్న విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు, మిల్లర్లు, హమాలీలు, ధాన్యం రవాణాకు ప్రత్యేకించిన రవాణా వాహనదారులతో మాట్లాడారు.

## నేడు సిపిఎం జంగారెడ్డిగూడెం మండల మహాసభ

**జంగారెడ్డిగూడెం రూరల్ :**ఈ నెల 12వ మంగళవారం జరగనున్న సిపిఎం జంగారెడ్డిగూడెం మండల 15వ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఎం.జీవరత్నం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని మైసన్నగూడెంలో మహాసభల ఏర్పాట్లను ఆయన సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం మూడేళ్లకోసారి గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయి వరకు మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది మైసన్నగూడెంలో 15వ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

వినతిపత్రం అందిస్తున్న నేతలు, కార్మికులు

మధ్యాహ్న భోజన పథక కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆ యూనియన్ జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి కోరారు. ఈ మేరకు ఎంఇఒ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి ఎంఇఒ తెల్లం బాబూరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ పథకం లక్ష్యానికి తగ్గట్టుగా పటిష్టంగా అమలు చేయాలని, బడ్జెట్ కేటాయించాలని కోరారు. కార్మికులకు రూ.మూడు వేలు ఇచ్చి వెట్టి చాకిరి చేయిస్తున్నారన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.20 మెనూ ఛార్జీలు పెంచిన తర్వాతే నూతన మెనూ అమలు చేయాలని కోరారు. మండల నాయకులు అనురాధ, దుర్గ, శాంతకుమారి, మరియమ్మ, సత్యవతి, సోమలమ్మ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

**కొయ్యలగూడెం :** పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీసం ఒక్కొక్క విద్యార్థికి రూ.20 మెనూ ఛార్జీలు పెంచిన తర్వాతే నూతన మెనూ అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శుక్లబోయన రాంబా బు కోరారు. ఈ మేరకు ఎంఇఒకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.విజయ కాంతం, పులపాకుల ప్రియాంక, ఎండి ఆశ, కె.కుమారి, శివంగులు, సత్యవతి, షేక్ నజీర్ బేగం పాల్గొన్నారు.

## మహిళల భద్రతే లక్ష్యం : డిఎస్‌పి

**ఏలూరు స్పోర్ట్స్ :**మహిళల భద్రతే లక్ష్యంగా జిల్లా పోలీసు యంత్రాంగం పని చేస్తుందని ఏలూరు డిఎస్‌పి శ్రావణ్‌కుమార్ అన్నారు. నగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం ఆయన అభయ టీమ్‌తో కలిసి ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో భాగంగా ఆయన టీమ్‌తో కలిసి కళాశాలల ప్రాంగణాల్లో విద్యార్థులకు అభయపై అవగాహన కల్పించారు. ఆపదలో ఉన్నవారు అభయ టీమ్ 9550351100కు ఫిర్యాదు చేస్తే వెంటనే వారికి సహాయం అందే విధంగా ప్రణాళిక రూపొందించామని తెలిపారు.

## రైతులకు పంట రుణాలివ్వాలి

**చాట్రాయి :**సన్న, చిన్న కారు రైతులకు పంట రుణాలివ్వాలని జిల్లా వ్యవసాయ అధికారి షేక్ హబీబ్ బాష కోరారు. మండలంలోని చిన్నంపేట గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. రైతు సేవా కేంద్రంలో సొంత భూమి కలిగిన రైతులు, కౌలు రైతు లను సమావేశపరిచి రైతు సదస్సును మండల వ్యవసాయ శాఖ అధికారి బి.శివశంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ముసునూరు :**మండలంలోని చింతలవల్లి గ్రామం సొసైటీ పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి ఎస్.మధుమోహన్ మాట్లాడుతూ మండలంలోని 16 గ్రామాల్లో 2024 ఖరీఫ్ సీజన్‌లో 5,410 ఎకరాల్లో వరి పంట సాగు చేసినట్లు, 1.50 లక్షల క్వింటాళ్ల ధాన్యం పండే అవకాశం ఉన్నట్లు తెలిపారు.

## శ్రీవారికి రూ.2.04 కోట్ల ఆదాయం

**ద్వారకా తిరుమల :** ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి ఆలయ హుండీలను సోమవారం లెక్కించారు. 21 రోజులకు లెక్కించగా రూ.2,04,67,691 ఆదాయం వచ్చినట్లు ఆలయ ఇఒ మూర్తి తెలిపారు.

## మెడికల్ కాలేజీకి యల్లాప్రగడ పేరు హర్షణీయం

**ఏలూరు సిటీ :**డాక్టర్ యల్లాప్రగడ సుబ్బారావు పేరును ఏలూరు మెడికల్ కాలేజీకి ప్రకటించడం హర్షణీయమని జనసేన ఏలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రెడ్డి అప్పలనాయుడు అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆయన జన్మించిన జిల్లాల్లోనే ఏర్పాటుచేసిన వైద్య కళాశాలకు ఆయన పేరును పెట్టడం సముచితమని ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్‌కళ్యాణ్ సూచించిన వెంటనే ఆమోదించి నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, వైద్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

## 27 మద్యం సీసాలు స్వాధీనం

**కుక్కునూరు :**మండల పరిధిలోని వెలేరులో సిఐ రమేష్ బాబు ఆదేశాల మేరకు ఎస్ఐ రామకృష్ణ తమ సిబ్బందితో సోమవారం దాడి చేశారు. ఈ దాడిలో మద్దెల చంద్రశేఖర్ వద్ద నుంచి 27 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 83339 88814

## విద్యతోనే సమాజాభివృద్ధి

ప్రజాశక్తి - ఏలూరు

విలువలతో కూడిన విద్య సమాజాభివృద్ధికి బాటలు వేస్తుందని కలెక్టర్ వెట్రిసెల్వి చెప్పారు. భారత స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుక సోమవారం కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ విద్యా దినోత్సవం, మైనారిటీ సంక్షేమ దినోత్సవం కార్యక్రమాలు నిర్వహించారు. మౌలా నా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి కలెక్టర్ కె.వెట్రిసెల్వి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ఏలూరు అర్బన్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల చరిత్ర విభాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షతన జాతీయ విద్యా దినోత్సవాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రాంబాబు, ఐక్యుఎసి కో-ఆర్డినేటర్ ఎం.కృష్ణచైతన్య, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు టివి.దుర్గాప్రసాద్, అధ్యాపకులు పాల్గొన్నారు.

**చాట్రాయి :** మండలంలోని తుమ్మగూడెం ఎంపిపిఎస్ ఉర్దూ పాఠశాలలో మౌలానాఅబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు ప్రధానోపాధ్యాయులు గంపా వెంకట్రావు తెలిపారు.

**కలిదిండి :** స్థానిక షాదీఖానా వద్ద మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ చిత్ర పటానికి నివాళులర్పించారు. ముస్లిం ఐక్యవేదిక కైకలూరు ని యోజకవర్గ అధ్యక్షులు అబ్దుల్ అస్లామ్, షాదీఖానా కమిటీ అధ్యక్షులు ఫరూఖ్, మైనారిటీ నాయకులు అయూబ్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

### ప్రకటన

**మహారాజశ్రీ తణుకు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో**

**I.A.No.2/2024 in O.S.No.75/2016**

పిటీషనర్లు : వెలగల అమ్మిరెడ్డి వగైరాలు

VS

రెస్పాండెంటు : కంకిపాటి రాజేశ్వరి, తండ్రి: బాతుయేలు, డో.నెం.29-8-9, గాడేల్లివారి వీధి, తణుకు, టి.జె.సి.జె.సి.

పై నెంబరులో 2వ ప్రతివాది అయిన కంకిపాటి రత్నం గారు చనిపోయినందున మీరు ఆమెకు వారసురాలు అయినందున దావాలో మిమ్మలను ప్రతివాదిగా జేర్పించవలసిందిగా కోరుచూ పిటీషను దాఖలు చేసినారు. సదరు పిటీషనులో శ్రీ కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపినప్పటికీ తీసుకొనక Avoid చేయుచున్నందున మీకు Substitute Service ద్వారా పేపరు పబ్లికేషన్ ఇచ్చి నోటీసు అమలు జరుపవలసిందిగా శ్రీ కోర్టు వారు ఉత్తర్వులు ఇచ్చియున్నారు.

కాబట్టి ఈ నోటీసు ప్రచురించిన తేదీ లగాయితు నెల రోజులలో శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలియజేసుకొనవలెను.

**పి.అప్పారావు**
అడ్వకేట్, **తణుకు**
సెల్9396289499

## రూ. 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలి

**చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులు**

ప్రజాశక్తి - చింతలపూడి

తమకు రూ.50 లక్షలకు తగ్గకుండా నష్టపరిహారం చెల్లించాలని చింతలపూడి ఎత్తిపోతల పథకం భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. వారితో తహాశీల్దార్ ప్రమద్వర సోమవారం తహాశీ ల్దార్ కార్యాలయం వద్ద చర్చించారు. ఈ సంద ర్భంగా భూ నిర్వాసితులు మాట్లాడుతూ ప్రస్తుత మార్కెట్ ధర ఎకరం రూ.50 లక్షల నుంచి రూ.కోటి ఉన్నందున కనీసం రూ.50 లక్షలకు తగ్గకుండా నష్టపరిహారం చెల్లించాలని కోరారు. బోర్లు, మోటార్లు, చెట్లు కోల్పోతున్న వాటికి ప్రస్తుత ధర నిర్ణయించి చెల్లించాలని కోరారు. భూ నష్టప రిహారం, ఇతర నష్ట పరిహారాలు ఒకేసారి రైతుకు చెల్లించాలని డిమాండ్ చేశారు. కాలువలో ఇళ్లు, ఇళ్ల స్థలాలు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పరివాహక ప్రాంత చెరువులన్నీ నీటితో నింపే విధంగా డిజైన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుల్లూరి సోమశేఖర్, కార్యదర్శి దొంత కృష్ణ, పిడపర్తి చంద్రశేఖర్ రెడ్డి, పచ్చల శివ, వనమాల రాంబాబు, వనమాల ధర్మ, లింగస్వామి, మా ఊరి సత్యనారాయణరెడ్డి, భూములు కోల్పోతున్న రైతులు దాదాపు 60 మంది పాల్గొన్నారు.

### రైతులతో ఇన్‌ఛార్జి తహాశీల్దార్ సమావేశం

**జీలుగుమిల్లి :** మండలంలో ఉన్న చింతలపూడి ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న రైతులతో ఇన్‌ఛార్జి తహాశీల్దార్ స్లీవజోజి తహాసీల్దార్ కార్యాలయంలో సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి తహాశీల్దార్ మాట్లాడుతూ చింతలపూడి ఎత్తిపోతల పథక పరిహారానికి సంబంధించి రైతులకు ఉన్న సందేహాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం రైతులు మాట్లాడుతూ భూము లకు ఇచ్చే పరిహారం పెంచాలని, చెట్లు, ఇతర సంపదకు కూడా పరిహారం ఇవ్వాలని కోరారు.

## 'ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్‌వైజర్‌పై చర్యలు తీసుకోవాలి'

**కొయ్యలగూడెం :**కొయ్యలగూడెం ఐసిడిఎస్ ప్రాజెక్ట్‌లోని కొయ్యలగూడెం సెక్టార్ సూపర్‌వైజర్ ఎ.నయోమిరాణి అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని, ఆమెపై కఠిన చర్యలు తీసుకోవాలని అంగన్‌వాడీ వర్కర్ల, హెల్పర్ల యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు సోమవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డ సూపర్‌వైజర్ ఎ.నయోమిరాణిపై ఎటువంటి చర్య తీసుకోకుండా తూతూ మంత్రంగా ఉన్నతాధికారులు వ్యవహరించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో కె.విజయలక్ష్మి, పి.భారతి, పద్మజ, జి.ధనలక్ష్మి, శ్రీదేవి పాల్గొన్నారు.

## కొండల రాయుడు నేత్రదానం

**భీమడోలు :**గుండుగొలను గ్రామానికి చెందిన రైతు ప్రముఖులు మొగళ్ల పాండురంగ విఠల్ కొండల రాయుడు(64) తన మరణానంతరం నేత్రదానం చేశారు. ఆయన జీవించి ఉండగానే హైదరాబాద్ కేంద్రంగా పనిచేసే అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాహక సంఘం ఏలూరు జిల్లా కో-ఆర్డినేటర్ టి.సుమన్‌బాబు ఆయనను కలిశారు. మరణాంతరం నేత్రదానం చేసేందుకు ఆయనను ప్రోత్సహించారు. అంగీకారం పొందారు. కొండలరాయుడు రాజమండ్రి వైద్యశాలలో చికిత్స పొందుతూ సోమవారం ఉదయం చనిపోయారు. ఆయన కోరిక మేరకు కుటుంబ సభ్యులు అంగీకారంతో ఎల్‌వి.ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ సిబ్బంది, నిడదవోలుకు చెందిన రామాయమ్మ ఇంటర్నేషనల్ ఐ ఇన్స్టిట్యూట్ సిబ్బంది సంయుక్తంగా కొండలరాయుడు రెటీనాను సేకరించి భద్రపరిచారు.

---

**మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 122/2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ -వాది

మరియు

D-1) బోళ్ళ సుజాత అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: బోళ్ళ సుజాత, W/o. సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 3-75, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 130/2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ -వాది

మరియు

D-1) తోలేటి భవాని అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: తోలేటి భవాని, W/o. పాండురంగారావు, డోర్ నెం. 4-85, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: మారిశెట్టి వీరాస్వామి, S/o. అంజమూర్తి, డోర్ నెం. 4-108, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 291/2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

మరియు

D-1) కట్టా అనూరాధ అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: కట్టా అనూరాధ, W/o. కృష్ణమూర్తి, డోర్ నెం. 4-31/4, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల సుబ్బలక్ష్మి, W/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 339/2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

మరియు

D-1) కట్టా మురళి అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: కట్టా మురళి, S/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: కట్టా పద్మావతి, D/o. వెంకటేశ్వరరావు, డోర్ నెం. 5-104, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 124/2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ -వాది

మరియు

D-1) కట్టా ఉష అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: కట్టా ఉష, W/o. రామారావు, డోర్ నెం. 2-32, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: పజ్జూరి రమేష్, S/o. మల్లేశ్వరరావు, డోర్ నెం. 19-5-11, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 241/2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

మరియు

D-1) ఆరేపల్లి నాగరత్నం అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: ఆరేపల్లి నాగరత్నం, W/o. రంగనాధం, డోర్ నెం. 3-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల వర్ధనరావు, S/o. చిరంజీవి, డోర్ నెం. 4-105, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 223/2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ -వాది

మరియు

D-1) ఆరేపల్లి నాగేశ్వరరావు అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: ఆరేపల్లి నాగేశ్వరరావు, S/o. పెదగంగరాజు, డోర్ నెం. 24-15-54, శంభునిపేట, పాలకొల్లు. ప॥గో॥జిల్లా.

D-2: వేముల రాము, S/o. మోహనరావు, డోర్ నెం. 4-120, కొంతేరు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 118/2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ -వాది

మరియు

D-1) షేక్ గౌస్ బీబీ అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: షేక్ గౌస్ బీబీ, W/o. మీరామదీన్, డోర్ నెం. 2-110, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: వేముల అశ్వనికుమార్, S/o. భాస్కరరావు, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 132/2023**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ -వాది

మరియు

D-1) మెట్ల నారాయణరావు అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: మెట్ల నారాయణరావు, S/o. రామారావు, డోర్ నెం. 2-18, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: తోలేటి పాండురంగారావు, S/o. నర్సింహరావు, డోర్ నెం. 22-5-12, 19వ బ్లాకు, బంగారువారిచెరువుగట్టు, పాలకొల్లు, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)-కమ్-జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 327/2022**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్, రిప్రజెంటెడ్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్, వీరవాసరం -వాది

మరియు

D-1) ఆరేపల్లి నటరాజన్ అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-1: ఆరేపల్లి నటరాజన్, S/o. సత్యనారాయణ, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

D-2: ఆరేపల్లి రాధ, W/o. నటరాజన్, డోర్ నెం. 4-125, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

మీరు వాది స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, వీరవాసరం బ్రాంచ్ వారికి చెల్లించవలసిన బాకీ చెల్లించనందున మహారాజశ్రీ నరసాపురం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) -కమ్-జుడిషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ వారి కోర్టులో పై నెంబరు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో శ్రీ కోర్టు వారి ద్వారాను, రిజిష్టరు పోస్టు ద్వారాను దావా సమన్లు పంపించిననూ అవి అమలు కానందున ఈ ప్రకటన ద్వారా మీకు తెలియజేయునది ఏమనగా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని కోర్టుకు హాజరై మీ అక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున సదరు దావా విచారించబడి తీర్మానించబడునని మీకు తెలియచేయడమైనది.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 26-10-2024 సెల్: 98662 59514

---

**మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు-కమ్-ఫస్ట్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ వారి కోర్టులో, నరసాపురం**

**O.S. No. 313/2021**

బ్యాంక్ ఆఫ్ బరోడా, నరసాపురం బ్రాంచ్, దాని బ్రాంచ్ మేనేజర్ -వాది

మరియు

D-1) జుత్తుక సావిత్రి అండ్ అనదర్ -ప్రతివాదులు

ప్రతివాదులకు సమన్లు

D-2: నిల్లా గిరిజాదుర్గ, W/o. శ్రీను, డోర్ నెం. 4-65, పుంతల ముసలమ్మ గుడి వద్ద, 4వ బ్లాకు, గగ్గిపర్రు, H/o అడవిపాలెం, యలమంచిలి మండలం, ప॥గో॥జిల్లా.

వాదికి చెల్లించాల్సిన రుణ మొత్తాన్ని వడ్డీతో సహా వసూలు చేసేందుకు పై దావా మీ పై దాఖలు చేయబడింది. దావా దాఖలు చేసిన తరువాత కోర్టు ద్వారా మరియు రిజిష్టర్ పోస్ట్ ద్వారా మీకు సమన్లు పంపబడ్డాయి, అవి తిరిగివచ్చాయి. అప్పుడు గౌరవనీయ న్యాయస్థానం వాది దాఖలు చేసిన దావా గురించి సమన్లు జారీ చేయబడిందని మీకు తెలియజేయడానికి ఈ పేపర్‌లో ప్రచురించాలని ఆదేశాలు జారీ చేసింది. కాబట్టి మీరు వ్యక్తిగతంగా, లేదా మీ న్యాయవాది ద్వారా **ది. 13-11-2024 సం॥రం తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** కోర్టుకు హాజరై మీపై దాఖలైనా దావాలో మీ వివరణ ఇవ్వవలసి ఉంటుంది. మీరు పైన పేర్కొన విచారణ తేదిలో కోర్టుకు హాజరు కావడంలో విఫలమైతే, పై దావాపై మీకు ఆసక్తిలేదని భావించి, విచారణ జరిపి తీర్పు వెలువరిస్తారు.

**మోచర్ల సత్యకృష్ణ,** న్యాయవాది
3-4-10, జంపావారి వీధి
నరసాపురం నరసాపురం-534275, ప॥గో॥జిల్లా
ది. 10-11-2024 సెల్: 98662 59514